# తీరని కోరిక

శ్రీ యర్రా మురళీకృష్ణమోహన్

వయస్సు మళ్లుతున్నకొద్దీ, కోరికలు రూపాంతరము పొందుతుంటాయి. చిన్నతనంలో, తిన్నన్ని లడ్డూలు పెడితే చాలనుకుంటారు. కొంచెం పెద్దయితే మంచి చొక్కా, లాగూ వేసుకొంటేనే చాలు, ఇంకేమీ అక్కరలేదు అనుకుంటారు. ప్రపంచజ్ఞానం తెలిసేక, పెద్ద ఉద్యోగాలు చేయాలని, లేకపోతే 'టిక్కు టక్కు టముకుల బండి' అని పాటలు పాడుతూ సినీమాలలో నటించాలని, హిందీ, ఇంగ్లీషు సినిమాలు చూచి, 'రాబిన్ హుడ్', 'సూపర్ మేన్'లా అవాలని అనిపిస్తుంది. ఇంకా పెద్దయ్యాక, అంటే ఇంచుమించు ఇరవై ఏళ్ళు సమీపించాక, హృదయంలో కోరికలు రూపాలు తీర్చిదిద్దుకొని, ఊటలూరి, అంచులు దాటుతోంటే తియ్యనికలలు కంటూ

"కలలు నిజము కాగా
కలకాల మొకటి......గా"

అని పాడుకొంటూ జీవితంపై అంబరం చుంబించే ఆశలతో ఉంటారు. ఆ తరువాత చాలాకాలానికి ఆ ఆశలు ఫలించక కొందఱు హృదయంలో స్మశానాన్ని సృష్టించుకొని ఎండువరడులై 'ఊరు పొమ్మని, కాడు రమ్మనే' పరిస్థితులలో 'రామనామ సంకీర్తనమే రక్తి ముక్తి' అంటూ జపతపాలతో కాలక్షేపం చేస్తూ భగవంతునిలో ఐక్యమైపోవాలనుకుంటారు.

కాని శాంతమనస్సులో కోరిక ఎక్కడున్నావే గొంగళీ అంటే వేసినచోటే ఆ అన్నట్టు మార్పు చెందలేదు. తిన్నన్ని లడ్డూలు పెడితేచాలనుకుంటాం చిన్నతనంలో. కాని తిన్నన్ని ఎవరూ పెట్టరు. అమ్మనడిగి ఒకటి, నాన్నదగ్గరొకటి, బావ్మని [illegible] మరొకటి. ఇలా మహాఅంటే నాలుగయిదుకు మించవు. అయితే, తిన్నన్ని దొరకక పోయినా కొన్నాళ్లకాధ్యాసపోతుంది. ఆ తర్వాత ఇంకోదానిపై మనస్సుపుడుతుంది. శాంత కోరిక ఇలా పోలేదు. నానాటికి హృదయంలో తిష్టవేసుకొని కూర్చున్నది. ఆమె తీరనికోరిక, ఏమిటంటే తను చెప్పే ప్రతీమాట, సలహా, ఎవరూ పాటించకపోవటమే.

"అమ్మా!...ఏదయినా పెట్టవే..." అంటుంది శాంత.

"ఇప్పుడు కాదు" అంటుంది అమ్మ.

ఇప్పుడు కాక మరెప్పుడో? అడిగినప్పుడు పెట్టదు.

"అమ్మా! కాలవకి నీళ్ళకు వెళ్ళనా?"

"వద్దమ్మా! జారిపడతావు."

హు! ఏదిచేస్తానన్నా వద్దంటుంది.

"పోనీ వంకాయలు తరగనా ?"

"చెయ్యి తెగేను. వద్దు. ఏమీవద్దు."

"తమ్ముడ్ని ఆడించు శాంతా!"

"నేను ఆడించలేను బాబు. ఆ వెధవ నాదగ్గ రుండడు. చేస్తానన్నది వద్దంటుంది చెయ్యనన్నది చెయ్యమంటుంది. ఏమిటో?"

"సరేలే అమ్మ!" అని ముద్దుగా నాన్నగాని, అమ్మగాని శాంతమాటకు ఒక్కసారి కూడా సమాధానం చెప్పలేదు. అయినా. ఆ పసి హృదయానికేమి తెలుసు మాతృప్రేమ. కాలవకు నీళ్ళకుపోతే జారిపడుతుందేమో? వంకాయలు తరుగుతుంటే చెయ్యి తెగవచ్చు. ఎప్పుడూ తాయిలాలు తింటూంటే అజీర్తిచేసి జ్వరం వస్తుంది. అందుకనే అమ్మ శాంత నేమీ చేయనీయదు. అయితే, ఆ పసిహృదయానికిదంతా తెలియదు. పెళ్ళయి పిల్లల్నికన్నాక తెలుస్తుంది కడుపుతీపి.

పోనీ నాన్న సంగతి చూద్దామా "నాన్నా! మంచినీళ్లు కావాలా ?" అంటే "అమ్మను పిలు శాంతా! కాఫీ తెమ్మను" అంటాడు నాన్న. కాఫీ త్రాగుతారుకదా అని మరునాడు ఆఫీసునుంచి రాగానే "కాఫీ తేనా, నాన్నా!" అంటుంది శాంత.

"వద్దమ్మ దార్లో తాగేవచ్చాను కాసిన్ని మంచినీళ్లు తీసుకురా అంటాడు!" నాన్న.

దార్లో పాతస్నేహితు డొకడు కనపడి కాఫీహొటల్ కి బలవంతంగా తీసికెళ్లాడు నాన్నని. కాఫీ త్రాగడానికి కాలంలో సమయం సందర్భాలు లేకపోయినా, నాన్న రోజుకి రెండుసార్లే త్రాగుతాడు ప్రొద్దున్న, సాయంత్రం. 'మానవులు అలవాట్లకు బానిసలు' అన్న సంగతి శాంతకు ఇంకా తెలియదు.

"నే బెల్లమ్ముక్క తెస్తా" అనేది శాంత బువ్వాలాటల్లో.

"ఉహు! పంచదార తే" అనేవారు జట్టువాళ్లు.

"మేము ఆడపెళ్లివారం. మాబొమ్మ పెళ్లికూతురు."

"వీల్లేదు, మా బొమ్మ పెళ్లికూతురు."

ఇలా, బువ్వాలాటల్లో, బొమ్మల పెళ్లిళ్ళలో కూడా శాంతమాట ఎవరూ వినేవారు కారు. ఇది శాంతను మరింత పిచ్చెక్కించింది. అవును పాపం ఇంకా శాంతకు స్వార్థం తెలియదు. ఇంట్లో

## మతిమరుపు

ఆరోజు పర్వదినం. నేనూ, నామిత్రుడూ సముద్ర స్నానానికి వెళ్లాం. బాగా ముసలి ఆయన - ఎవరో రిటైరైన ప్రభుత్వోద్యోగి కాబోలు- చేతికి మంచి ఖరీదైన గడియారం పెట్టుకొని అలాగే స్నానం చేయటానికి సముద్రంలో దిగుతున్నాడు. నేనూ నా మిత్రుడు ఆగడియారం పాడైపోతుందని కంగారు పడి, ఆముసలి ఆయనను పిలిచి 'తమరు గడియారం తీసెయ్యటం మరచిపోయినట్లున్నారు! అని హెచ్చరించాము.

"అవునవును. అన్నట్లు బాగా జ్ఞాపకం చేశారు" అంటూనే ఆయన గడియారం పట్టాను వూడదీసి పరాకుగా సముద్రం కేసి చూస్తూ, దాన్ని నీళ్లల్లో పడేసి తను వెనక్కి పోయి గట్టుమీద కూర్చొండి పోయాడు.



అమ్మ, నాన్న కాక స్నేహితురాండ్రు కూడా తన మాట వినరేమిటా అని స్వతహాగా దెబ్బలాడే తరహాలేని శాంత అనుకొనేది.

అవి నాన్నకు వేసవి శెలవులు. నాన్న శాంతను వాళ్ళ బామ్మగారింటికి తీసికెళ్ళాడు. బామ్మ పిండివంటలతో నాన్నకు శాంతకు మస్తుగా వండిపెట్టేది. ఒకోరోజున శాంత ఏమీ తినకపోతే "అయ్యో అపురూపమా! కొంచెం వేసుకోవే" అనేది బామ్మ. అవాళ బామ్మ క్షీరాన్నం చేసింది. శాంతకు క్షీరాన్నం అంటే అబ్బ మహా యిష్టం. అందుకనే మూడుసార్లు వేయించుకుంది.

"కాస్త చూసుకొని తినవే పిల్లా" అంది బామ్మ. శాంత హృదయం చివుక్కుమంది. వద్దంటే వేయించుకోమంటుంది. ఇష్టమయినది కాస్త వేయించుకొని తింటే చూసుకొని తినమంటుంది. ఎలా చచ్చేదీ. శాంతకు రానురాను పెద్దాళ్లంటే చిరాకుపుట్టింది. పిల్లలనేది ప్రతిదీ, వాళ్లు చేసే ప్రతీపనీ పెద్దలు కాదనాలికాబోలు. తనూ పెద్దయ్యాక, తనూ పిల్లల మాటలు, పనులూ, "అలా కాదు" "ఇలాకాదు" అనాలి కాబోలునని సరిపెట్టుకుంది శాంత.

* * *

కాలం చాలా జోరుగా పరుగెడుతుంది. శాంత నేడు వివాహిత. చిన్నప్పుడు తన మాటలను అంతా తోసేసేవారు. పెద్దయితే తనమాట చెల్లుబడవుతుందనుకుంది. ఇప్పుడు తను పెద్దయింది. మాతృదేవికూడ కాబోతుంది. అటువంటి తన మాటంటే కట్టుకున్న మొగుడునుంచీ, అంట్లు తోమే సుబ్బిదాకా అందరికీ నిర్లక్ష్యమే-అందరూ వ్యతిరేకంగా అనేవారే.

"అత్తయ్యా! కూరేం చేయమంటారు?"

"ఏదో ఒకటి చెయ్యవే" అంటుంది అత్త. తీరా వంటయిపోయాక. విస్తరిముందు

"ఏమిచేశావే కోడలుపిల్లా" అంటుంది.

"అరటికాయ వేపుడు, పప్పులుసూనండీ"

"కొబ్బరి పచ్చడి చేయకపోయావూ" అంటుంది. మొదట చెప్పకూడదూ!

"ఒసేయి! సుబ్బీ ముందీగది చిమ్మ"

"ఉండండమ్మా! ఏంటి ఖారు" కసురుతుంది సుబ్బి.

" 'పెళ్లిచేసిచూడు' చాలా బాగుందట. తీసికెళ్ళరూ?"

"అది అమ్మనడగవలసిన విషయం" అంటాడు మొగుడుగారు.

ఇక ఇంట్లో కష్టసుఖాలు భర్తతో చెప్పబోతే "అబ్బబ్బ, ఇలాటివన్నీ వస్తాయనే నేనసలు పెళ్ళే వద్దన్నాను. అయితేం విధి వదలదుగా" అంటాడు, కించిత్తైనా ఆ వాతావరణాన్ని అర్థం చేసుకోని భర్త.

"అయితే మడికట్టుకొని కూర్చోలేకపోయారా? సన్యాసుల్లో కలిస్తే మరీ బాగుండేదిగా!" అని శాంతహృదయంలో ఎవరో చెపుతున్నట్టుండేది.

"ఆ! తప్పు. ఆయన దేవరనుకున్నావు; నీ భర్త. భారతనారీమణులను మరచిపోయావుటమ్మా? సీత, సావిత్రి, దమయంతి"..... అంటూ అంతరాత్మ గోలపెట్టేది.

"ఖర్మం కాకపోతే మరేమిటి. నే ననుకున్నది నా అంతరాత్మ కాదంటుంది; ఇక ఇతరులు అనటానికేం" అనుకొనేది శాంత.

రోజులు గడుస్తున్నకొద్దీ శాంత కా వాతావరణం అలవాటయిపోయింది. భర్త లాలనపాలనలలో ఆమె అమరసుఖాన్ని పొందుతున్నా, ఆమెలో అసంతృప్తి ఉండి ఉండి తలెత్తుతుండేది.

ప్రజలు ఆకలిదప్పులతో "అన్నమో రామచంద్రా" అంటూ అసువులు బాయుచున్నా; బొజ్జలునిండిన దొరలు విర్రవీగుతున్నా, "చక్కిలిగింతలు లేవా, చక్కని ఊహలు రావా" అని ప్రణయ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులైన యువతీయువకులు కేరింతలు కొడుతూ, మధుర మధురాసక్త హృదయాలతో స్వర్గసీమల్లో కన్నూ, మిన్నూ కానక స్వేచ్ఛావిహారం చేస్తున్నా, ఉన్నట్టుండి మానవులు సూర్య, చంద్ర గోళాల్లోకి ప్రయాణం సాగించబోతున్నా, యుగాంతానికి నాందిగా యాటంబాంబులు సృష్టింపబడుతున్నా, ఏమయినా సరే,-కాలచక్రం నివ్వెరబోదు, కాస్త ఆగి పరికించి చూడనైనా చూడదు. దానిపని దానిదే కదా!

(53-వ పేజీ చూడండి)

224 Pages 7 th Edition

**300 MODEL LETTERS**

in Money's Model Letter-Writer & Business Correspondence.

Price. Rs. 1—8—0. Postage 0—8—0.

**A. S. MONEY & Co.,**

14, Sambier St., Madras-1.

# తీరిన కోరిక

(7-వ పేజీ తరువాయి)

ఇప్పుడు శాంత యింట్లో సర్వాధికారిణి. ఆమె మాటకు తిరుగులేదంటే-లేదు. ఆమె నలుగురుబిడ్డల తల్లి కూడా.

"చిట్టీ! నాన్నగార్ని స్నానానికి రమ్మను, నీళ్లు చల్లారిపోతాయి."

వెంటనే నాన్న స్నానంచేసి వెళ్లేవారు.

"పిల్లలూ - పదయింది బడికి పోరేం?"

పిల్లలు మాట్లాడకుండా బడికి వెళ్ళేవారు.

"ఓసే! అప్పలమ్మా ఆ గది ముందు చిమ్ము"

అలాగే చేసేది అప్పలమ్మ.

"ఈవాళ సినీమాకు వెళదాం తొందరగా రండి."

"అలాగే" అనేవాడు-పూర్వం "అమ్మ వడుగు" అన్న భర్త.

జీవితం సుఖమయంగా జరుపుకోవాలంటే పరిసర వాతావరణాన్ని అవగాహన చేసుకోవాలి. ఇది చిన్నతనంలో అర్థంకాని విషయం కావచ్చు. అయినా బుద్ధిమంతులయిన పెద్దల సహకారంలో పిన్నలు తమ భావిజీవితాన్ని మధురాతి మధురంగా తీర్చి దిద్దుకోవచ్చు.

కొందరు పెద్దలు ఈ విషయాన్ని గమనించక అనవసరంగా బాధపడతారు. అందుకు శాంత ఒక చక్కని ఉదాహరణ. ఆమె ఇప్పుడు పొందుతున్న సంతృప్తి ఎన్నడు ఎరుగనే ఎరుగదు. అందుకు కారణం శాంతకు తెలియదు. ఇక ముందుమాత్రం తెలుస్తుందా? తనలో చిన్నప్పటినుండీ గూడుకట్టుకొనిపోయిన కోరిక ఇప్పటికి తీరిపోయింది అనుకొంది శాంత. వాతావరణాన్ని అవగాహన చేసికోలేని శాంతకోరిక ఇప్పటికి తీరిందని, ఆమె అనుకోవటంలో ఆశ్చర్యమేముంది? ★

---

సినిమాలలో హాస్య వేషాలు తరుచువేసి బాగా పేరు సంపాదించిన ఒనానొక వ్యక్తి, ఒక రోజున రైల్లో ప్రయాణం చేస్తున్నాడు. కొన్ని స్టేషన్లు దాటాక టికెట్ కలెక్టరు యితడు వున్న పెట్టెలోకి వచ్చి, టిక్కెట్లు చూపించమని అడిగాడు. ఎన్ని జేబులు వుంటే అన్ని జేబులూ తడిమినా టిక్కెట్టు కనబడలేదు. తెల్లమొఖం వేశాడు.

ఈలోగా టిక్కెట్ కలెక్టరు యితడు ఫలాని హాస్య నటుడని గుర్తించి, "పోనీ లెండి. టిక్కెట్టు ఎక్కడో పారేసు కొన్నట్లున్నారు" అన్నాడు.

"మీరైతే దయ తలచి నన్ను వదిలిపెట్టుతున్నారు కానీ, యిప్పుడు ఆటిక్కెట్టు లేకపోతే, నేను దిగవలసిన స్టేషన్ ఏదో నాకెలా తెలుస్తుందా అని ఆలోచిస్తున్నాను." అన్నాడు ఆహాస్యనటుడు.

---

# కాలక్షేపం

(5-వ పేజీ తరువాయి)

భువి; భూలోకంబునందుండి య
స్తోకాంభోధి; పయోధినుండి
పవనాంధోలోకముం జేరె గం
గా కూలంకష; పెక్కుభంగులు
వివేకభ్రష్ట సంపాతముల్."

నిర్మలమైన ఆకాశగంగ ఆకాశంనుండి శివుని తలమీదకు వచ్చింది. అక్కడినుంచి శ్రీవహించిన హిమగిరిమీదకు దిగింది. అక్కడినుంచి భూమిమీదకు దిగింది. అక్కడినుంచి సముద్రంలోకి పోయింది. అక్కడినుంచి పాతాళలోకంలోనికి పోయి పాతాళగంగ అయింది. వివేక భ్రష్టులైనవారు కూడా యిదేవిధంగా అధోగతి పాలవుతారు అని వర్ణించాడు భర్తృహరి. కాని, కర్మమార్గంలోనుంచిన్నీ జ్ఞానమార్గంలోనుంచిన్నీ, భక్తిమార్గంలోకి జోల్తాకొట్టినప్పుడు భక్తుడు భ్రష్టుడు కాడు.


"పూవై తన్మకరందమై కరగి
పోబోనీళ్లకుం బిల్చినై"

పోవచ్చు – కరిగిపోతాడుగాని తరిగిపోడు. కరిగినీరైన లోహంలోని కల్మషం పోయి, అది మలీమస రహితమై, మరింత తేజస్సుతో ప్రకాశిస్తుంది. భక్తిమార్గ ప్రభావం అటువంటిది. భక్తునిలో ఉన్నది బంగారంలాంటి సరుకు అయితే, దేవదేవి కాదుగదా దేవదేవుని పుట్టించిన వాడుకూడా ఆభక్తుణ్ని ఏమీ చెయ్యలేడు.

"మన బంగారం మంచిదైతే, కంసాలివాని తప్పు లేదు." కర్మనియమం, జ్ఞానసాధన, ఇంద్రియనిగ్రహం ఉండవలసినవే. కాని, యీ మూడింటినీ మించింది భక్తుని ఆత్మసంస్కారం. అటువంటి భక్తాంఘ్రిరేణువు ఢిల్లీకి వెళ్ళినా భంగికాలనీలోనే (పాకీవాండ్లగూడెములోనే) బసచేస్తాడు. కోటీశ్వరుల మందిరములందు కోటిమర్యాదలందెడి మహాత్ముడు కుష్ఠరోగికి తన ఆశ్రమములో ఆశ్రయమిచ్చి అవ్యాజంగా అయాచితంగా స్వయంగా సమస్తోపచారాలు దాసానుదాసు నివలె చేశాడు. హిమాలయపర్వతాలవంటి మహోపచారాలు చేసినా, మహాత్ముని ఆత్మకు తేజస్సు తగ్గదు.

"తల హైకెత్తియె జ్యోతివెల్గు నెపుడున్-
తన్నట్లుగా త్రిప్పినన్." ★


మద్రాసు
సర్కారు
ఉత్పత్తి




కేరళ
డెంటల్ క్రీమ్

దంతముల ఆరోగ్యం
పెంపొందించుటకు సరికొత్తది

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్
డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు
మద్రాసు వారి ఒక డివిజన్.

Sistas-KS-33